




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం

20 మే 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

## రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం

- హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు
- సోదాల్లో రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారం, ఆస్తి పత్రాల స్వాధీనం
- హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు
- మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారులు



హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు. ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు

- మిగతా 2వ పేజీలో



## మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా

- మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్లా వ్యవహరిస్తానన్న సీఎం చంద్రబాబు
- వేట నిషేధ సమయంలో 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్ల ఆర్థిక సాయం
- మత్స్యకార మహిళల కోసం సీవీడ్ సాగు, 60% సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- మన జలాల్లో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్లను అడ్డుకుంటామని హామీ
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, తీర గ్రామాలకు మెటల్ రోడ్ల ప్రకటన

"చేపలు పట్టడమే కాదు, వాటిని అమ్ముకోవడంలోనూ మత్స్యకారులకు అండగా ఉంటాను. మీ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా, ప్రపంచవ్యాప్తంగా గిరాకీ సృష్టించేలా ఒక మార్కెటింగ్ మేనేజర్‌లా నేను వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేపలు మంచి పౌష్టికాహారమని, ప్రోటీన్లు అధికంగా ఉండే ఈ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మన మత్స్యకారులకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేవలం వేటకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతతో, కొత్త ఆదాయ మార్గాలతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, తుమ్మలపెంట గ్రామంలో

2లో

## దివ్యాంగులకు వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుందని భరోసా

- మాజీ సీఎం వైఎస్ జగన్‌కు వివరించిన ఆల్ యూనివర్సిటీ దివ్యాంగ్ వింగ్స్ ప్రతినిధులు
- వికలాంగుల హక్కుల చట్టాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆవేదన
- పీహెచ్‌డీ చేసినా రిజర్వేషన్లు లేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని వెల్లడి



2లో



## వీధికుక్కలకు 'కారుణ్య మరణం'

- ప్రజలకు ముప్పుగా మారిన శునకాలను తొలగించాలి
- పిల్లలు, వృద్ధులు ప్రాణభయంతో బతకడాన్ని చూస్తూ ఊరుకోలేం
- గౌరవంగా జీవించే హక్కు అంటే స్వేచ్ఛగా తిరిగే హక్కు కూడా..
- శునకాల నియంత్రణ చర్యలు తీసుకునే అధికారులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయరాదు

2లో

## సంబంధాలు ఉన్నతస్థాయికి

- భారత్, నార్డిక్ దేశాల మధ్య గ్రీన్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ వ్యూహాత్మక భాగస్వామ్యం
- మూడో ఇండియానార్డిక్ సదస్సులో నిర్ణయం

ఓస్లో: తమ సంబంధాలను ఇకపై గ్రీన్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని భారత్, నార్డిక్ దేశాలు నిర్ణయించుకున్నాయి. భారత ప్రధాని మోదీ మంగళవారం నార్వే రాజధాని ఓస్లోలో మూడో ఇండియానార్డిక్ సదస్సులో పాల్గొన్నారు. క్లీన్ ఎనర్జీ, సుస్థిరాభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, నవీన సాంకేతిక పరిజ్ఞానంతోపాటు కీలక రంగాల్లో పరస్పర సహకారంపై విస్తృతంగా



## స్విచ్‌లు నొక్కడం తప్ప జగన్ చేసిందేమీ లేదు

- వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారన్న షర్మిల
- బటన్లు నొక్కినంత మాత్రాన మళ్లీ సీఎంలు కాలేరని ఎద్దేవా
- వైఎస్సార్ ఆశయాలను నాశనం చేశారని మండిపాటు



## దేశంలో ఆర్థిక తుపాన్..

లక్నో: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో ఆర్థిక తుపాన్ రాబోతుందన్నారు. ప్రజలందరూ భారీ ఆర్థిక సంక్షోభం ఎదుర్కోక తప్పదని మోదీ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చుతాయని తెలిపారు. రాయిబరేలీలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సామాన్యులంతా ఆర్థిక భారం ఎదుర్కొక తప్పదని బిలియనీర్ల కోసం మోదీ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేశారన్నారు.



2లో

## ఈనెల 21న మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ భేటి

- శాఖలకు సీఎస్ కీలక ఆదేశాలు జారీ
- ఎజెండా అంశాలు మంగళవారం సాయంత్రంలోగా సమర్పించాలి
- అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశం






# సేవ సంకల్పంతో సేవ చేయాలనే దృఢమైన నిశ్చయం కపిల్ కుమార్ అగర్వాల్ లక్ష్యం

**- భగీరథ మహర్షిలాగా ఒక దీక్షతో నిస్వార్ధంగా అనాధల ఆకలి తీరుస్తున్న యువ సామాజికవేత్త**

**- ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్ధంగా సేవా చేయాలనే గొప్ప సంకల్పం... అనాధల ఆకలి తీర్చాలని వారి దృఢమైన నిశ్చయం.!**

**- నేటి యువతకు- యువజన సంఘాలకు- స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా నిలిచిన-- కపిల్ కుమార్ అగర్వాల్**

**సామాజికవేత్త కపిల్ కుమార్ అగర్వాల్ సేవలపై వార్త మిర్రర్ ప్రత్యేక కథనం**

సేవ సంకల్పంతో సమాజానికి సేవ చేయాలనే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని 11 సంవత్సరాల క్రితం మొదలుపెట్టిన సేవ కార్యక్రమాలు నేటికీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయి. అతడు ఒక భగీరథ మహర్షి లాగా పట్టుదలతో, దీక్షతో , తపస్వీల స్ఫూర్తితో శ్రీకృష్ణ నామ జపంతో నిస్వార్ధంగా ఎటువంటి స్వలాభాలకు పాల్పడకుండా నా సేవలను కొనసాగిస్తానని నా శక్తి ఉన్నంతవరకు, కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు నడుస్తున్న యువ సామాజికవేత్త కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్

**- వారంతరాల్లో నిరంతర సేవా కార్యక్రమాలు.... ఆలయాల్లో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు**

కర్మన్ ఘట్ హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం ఆలయానికి వచ్చే విశేష భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ.! అనాధ పాఠశాల విద్యార్థులకు, ఓల్డ్ హోమ్ అనాథలకు, అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహిస్తూ.! మండే ఎండలలో రోడ్డుపై వెళుతున్న ప్రజలకు చల్లని మజ్జిగ చేతికి అందిస్తూ.! చల్లటి ఫిల్టర్ నీళ్లను ప్రజలకు అందిస్తూ.! పరీక్ష సమయంలో పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తూ.! "చలికాలంలో రోడ్డుపై నిద్రిస్తున్న అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేస్తూ" అనేక కార్యక్రమాలను తన సేవా సంస్థ సభ్యులతో కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు

**- నిరుపేదల ఆరోగ్యం కై హెల్త్ క్యాంపులు- కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు**

వర్షాకాలం, చలికాలం, ఎండాకాలంలో నిరుపేదల కాలనీలలో సీజనల్ వ్యాధులు రాకుండా కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో వారికి అవగాహన కల్పిస్తూ, స్లమ్ లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం, కరోనా విపత్కర పరిస్థితులలో కూడా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు "మాస్కులు" శానిటైజర్" అందిస్తూ కరోనాలో ఇతర రాష్ట్రాల ప్రజలు రాష్ట్రాన్ని వదిలి కాలినడకన వెళ్లే కార్మికులకు చెప్పుల పంపిణీ చేయడం, కరోనాలో ఒకరిని తాకాలన్న భయపడే రోజుల్లో కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు ప్రజల వద్దకు వెళ్లి వారికి

**- అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు**

**- హిందూ సనాతన ధర్మం, యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల లో పాల్గొనేలా కపిల్ కుమార్ అగర్వాల్ కృషి**

భాగ్యనగరంలో అత్యంత వైభవంగా నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను, దుర్గామాత




నవరాత్రి ఉత్సవాలను, హనుమాన్ జయంతి శోభాయాత్ర లో యువత పాల్గొనాలని పిలుపునిస్తూ.! తన కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో తన సంస్థ సభ్యులతో అత్యంత వైభవంగా, సంస్కృతి పరంగా సాంప్రదాయపరంగా తన సభ్యులతో పాల్గొంటూ ఆ కార్యక్రమాల విజయవంతంలో ముఖ్యపాత్ర పోషించిన వ్యక్తి కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్

**- పుట్టినరోజు వేడుకలు- వివాహ మహోత్సవ కార్యక్రమాలపై సమాజానికి అవగాహన కల్పిస్తూ**

నేటితరం యువత జరుపుకుంటున్న పుట్టినరోజు వేడుకల్లో "ముక్క "సుక్క" ఏర్పాట్లు చేసుకొని దుబార ఖర్చులు నియంత్రించాలని, వివాహ మహోత్సవ కార్యక్రమాలకు కూడా బందు బలగంతో కాస్ట్లీ హోటల్ లలో డిన్నర్ లు ఏర్పాటు చేస్తూ ఫామ్ హౌస్ లో దుబార ఖర్చులు చేయవద్దని, మీ పుట్టినరోజు వేడుకలని, మీ వివాహ మహోత్సవ వేడుక సందర్భంలో అనాధ పాఠశాల పిల్లల కడుపు నింపాలని,ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు ఒక పూట అన్నం పెట్టాలని పత్రికా ప్రకటన ద్వారా సోషల్ మీడియా ద్వారా నిరంతరం ప్రచారం చేస్తూ ఎంతో మందిలో మార్పు తీసుకొచ్చిన కపిల్ కుమార్ అగర్వాల్ ఘనత

**- కపిల్ కుమార్ అగర్వాల్ ని ఆదర్శంగా తీసుకుంటున్న యువత, స్వచ్ఛంద సంస్థలు**

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 11 సంవత్సరాలుగా నిరంతరం కొనసాగిస్తున్న



అనేక సేవా కార్యక్రమాలను "సోషల్ మీడియా ద్వారా" పత్రికా ప్రకటన ద్వారా" ప్రత్యక్షంగా చూసినవారు కూడా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, యువత, యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, నగరంలోని కాలనీ కమిటీ నాయకులు మనము కూడా అనాధలకు, అభాగ్యులకు సేవ చేయాలనే భావనకు వచ్చి కృష్ణా గోపాల్ సేవా సమితి ని ఆదర్శంగా తీసుకొని చాలా ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న మాట వాస్తవమే సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ సేవా సమితి సభ్యులు వీరి సేవలను ఇలాగే కొనసాగిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ..... వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో గణేష్ సాగర్

# డివిజన్ రాజకీయాలకు కాప్రా చెరువు వేదిక

**35 కోట్ల రూపాయల అభివృద్ధి నిధుల చిచ్చు**

**ఆ ఘనత మాదంటే మాది కాంగ్రెస్,బిఆర్ఎస్**

**అయోమయంలో కాప్రా డివిజన్ ప్రజలు**

**చర్చనీయాంశంగా కాప్రా చెరువు అభివృద్ధి**

**భూమి పూజ అధికారికమా- అనధికారికమా**

**అయితే ప్రభుత్వ అధికారుల జాడేది**

**బిఆర్ఎస్ కు ఎందుకంత అత్యుత్సాహం**

**కాప్రా, వార్త మిర్రర్, మే 19 :** చారిత్రాత్మకమైన కాప్రా చెరువు రాజకీయాలకు వేదికగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెరువుల సంరక్షణ, అభివృద్ధిలో భాగంగా నిధులను కేటాయిస్తోంది. కాప్రా చెరువు అభివృద్ధికి 35 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. నిధులు కేటాయించినట్లు ప్రకటన వెలువడిన వెంటనే ఈ ఘనతమాదేనంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుటాహుటిన కాప్రా చెరువును సందర్శించారు. కాప్రా చెరువు అభివృద్ధికి గాను అసెంబ్లీ




సమావేశంలో చర్చించి ముఖ్య మంత్రి, మంత్రుల సమన్వయంతో తామే సాధించినట్లు స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వర్గం చెప్పుకుంటుంది. దీంతో ఆ రెండు పార్టీలు నిధులు సాధించిన ఘనత మాదంటే మాదంటూ పోటీ పడుతుండడంతో కాప్రా డివిజన్ ప్రజలు అయోమయంలో పడ్డారు. డివిజన్లో కాప్రా చెరువు నిధులు చిచ్చు పెట్టినట్లు అయిందని స్థానికులు వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందుమల్ల పరమేశ్వర్ రెడ్డిహైడ్రాఅధికారులు,నాయకులు ,కార్యకర్తలతో కలిసి చెరువు అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలం లేకుండా ఇది ఎలా సాధ్యమవుతుంది అంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక అడుగు ముందుకు వేసి స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేత భూమి పూజ చేయించారు.



ఆర్భాటంగా వేదికను ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం చర్చనీయాంశంగా మారింది. హైడ్రా, ఇరిగేషన్, ఎం ఎం సి కార్పొరేషన్ సంబంధించిన ఏ ఒక్క అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం, ఎలాంటి శిలాఫలకం లేకపోవడంతో ఈ భూమి పూజ అధికారిక మా, అనధికారిక మా అంటూ చర్చకు కొనసాగుతోంది. వన్ మెన్ షో గా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు సైతం తప్పుపడుతున్నారు. ఏది ఏమి అయినప్పటికీ కాప్రా చెరువు అభివృద్ధి నిధులు డివిజన్లో చిచ్చుపెట్టినట్లేనని పలువురు రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. ఏ పార్టీకి ఆ పార్టీ నాయకులు నియోజకవర్గంలో జరుగుతున్న పనులను తమకు మైలేజ్ గా భావిస్తుండడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. పరిస్థితి



ఇలాగే కొనసాగితే ఎన్నికల వేళ ఆయా పార్టీలకు తారుమారయ్యే పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. కొందరు నాయకులు ప్రతి కార్యక్రమాన్ని క్యాష్ చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని మరో వాదన వినిపిస్తోంది. ఏది ఏమైనా ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ పార్టీ పోటాపోటీ కార్యక్రమాల్లో చేపడుతూ ప్రజలను అయోమయంలోకి నెట్టుతున్నారు.



# చెక్కు బౌన్స్ కేసులో డొంకని నగేష్ గౌడ్ కు శిక్ష



కాప్రా, వార్త మిర్రర్ ,మే 19 : చెక్ బౌన్స్ కేసులో నిందితుడు డొంకని నగేష్ గౌడ్ కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు ఆరు లక్షల రూపాయలు చెల్లించాలని నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.కిరణ్ కుమార్ మంగళవారం తీర్పునిచ్చారు. ఘట్కేసర్ మండలం ఔషాపూర్ గ్రామానికి చెందిన డొంకని నగేష్ గౌడ్ 2014 సంవత్సరంలో మూడు లక్షల రూపాయలను మౌలాలికి చెందిన గున్నాల అరుణ్ కుమార్ వద్ద చేబదులుగా తీసుకున్నాడు. అందుకు సంబంధించి చెక్కును అందజేశాడు. ఆ చెక్కు బ్యాంకులో డిపాజిట్ చేయగా బౌన్స్ అయింది. అందుకు సంబంధించి డొంకని నగేష్ గౌడ్ కాలయాపన చేస్తూ వచ్చాడు. న్యాయం కోసం గున్నాల అరుణ్ కుమార్ గౌడ్ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 2022 మార్చి ఏడవ తేదీన 19వ అదనపు మెట్రోపాలిటన్ న్యాయమూర్తి పూజా కందుకూరి డొంకని నగేష్ గౌడ్ కు శిక్ష ఖరారు చేసింది.అదనపు మెట్రోపాలిటన్ న్యాయమూర్తి తీర్పు పై నిందితుడు డొంకని నగేష్ గౌడ్ జిల్లా కోర్టును ఆశ్రయించాడు. నిందితుడు డొంకని నగేష్ గౌడ్ అప్పీల్ ను నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి డి. కిరణ్ కుమార్ కేసును కొట్టివేస్తూ మంగళవారం తీర్పును వెలువరించారు.డొంకని నగేష్ గౌడ్ ఆరు నెలల సాధారణ కారాగార శిక్షను విధించింది. చెక్కు మొత్తం మూడు లక్షల రూపాయలకు రెట్టింపుగా 6 లక్షల రూపాయలు అందజేయాలన్నారు.2014 సంవత్సరం నుంచి మూడు లక్షల రూపాయలకు గాను సంవత్సరానికి 9 శాతం వడ్డీతో చెల్లించాలని కోర్టు ఆదేశించింది. వచ్చేనెల జూన్ 19వ తేదీ లోపు నిందితుడు డొంకని నగేష్ గౌడ్ ట్రయల్ కోర్టులో లొంగిపోవాలని లేని పక్షంలో నాన్ బెయిలబుల్ వారంటీతో అరెస్ట్ చేసి జైలుకు తరలించాలని ట్రయల్ కోర్టును నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.కిరణ్ కుమార్ ఆదేశించారు.

# కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది.. కెఎల్ఆర్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 19 :- మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ మరియు మండలాల్లో యూత్ వింగ్ నియామక ప్రక్రియను త్వరలోనే చేపడతామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే అర్హులైన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. యువతకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించి, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నియామకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయానికి తమ దరఖాస్తులు సమర్పించాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.



# ఘనంగా తలాటి రమేష్ నేత పుట్టినరోజు వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 19 :- మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ లిదేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ ముప్పిడి లింగస్వామి గౌడ్ బొడ్డుపల్లి మహేందర్ శ్రీమన్నారాయణ,శ్రీనివాస్, విజయలక్ష్మి,సుదర్శన్, రమేష్ గౌడ్, శ్యామ్ సుందర్, సాయి, మల్లేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 19 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన ఆడేపు రాజమౌళి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన సంద ర్భంగా మంగళవారం ఎస్సై సిహెచ్. సుధీర్ రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.భూమేష్ వారి వారి కార్యాలయాలకు రాజ మౌళిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై చిట్నేని సుధీర్ రావు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ చాలా బాధ్యతతో కూడిన పదవి అని, ప్రజలకు అన్ని విధాల మేలు, న్యాయం జరిగేటట్లు చూడాలని సూచించారు. అనంతరం ఎఫ్ఆర్ఓ టి.భూమేష్ మాట్లా డుతూ మేము జంతువులు, అటవీ సంపదను రక్షిస్తున్నామని అన్నారు. మీరు ప్రజల న్యాయమైన హక్కులను రక్షించేటట్లు చూడా లని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ సుందర్, ఏ.ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.




# ఎస్ఎన్డీపీ నాలా పనుల వేగంగా పూర్తి చేయాలి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 19 :- మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం డివిజన్లో విజయపురి కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎస్ఎన్డీపీ నాలాల నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువల పనులు పూర్తి కాకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు, రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు.ఇప్పటికే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. మధ్యలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, వర్షాల సమయంలో నగరం మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నగరాభివృద్ధి దృష్ట్యా మంచి ఆలోచనతో ఎస్ఎన్డీపీ నాలాల ప్రాజెక్టును ప్రారంభించారని, అయితే ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. దాదాపు రెండు సంవత్సరాలుగా పనులు కొనసాగుతున్నప్పటికీ ఇంకా పూర్తి కాలేదని పేర్కొన్నారు.అలాగే నగరంలో చెత్త సమస్య, తాగునీటి ఇబ్బందులు కూడా తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు బాధ్యతగా పనిచేసి చెత్త తొలగింపు, కాలువల శుభ్రత, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.వర్షాకాలానికి ముందే అన్ని డ్రైనేజీ, నాలాల పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే నగరంలోని



మూడు కార్పొరేషన్లకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆర్కే పురం డివిజన్, సరూర్నగర్ డివిజన్, ఎన్టీఆర్ నగర్ డివిజన్ చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవతి సమితి ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మే 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావు పేట మండలం నర్మాల గ్రామానికి చెందిన కోన సురేష్ బ్రతుకు దెరువు కోసం దుబాయి వెళ్ళాడు. గత నెల తన సోదరి పెళ్ళి నిశ్చయమావగ భారత్ కు వచ్చిన సురేష్ అనుకోకుండా రోడ్ ప్రమాదంలో గాయపడ్డాడు. వారిది నిరుపేద కుటుంబం అవడంతో విషయం తెలుసుకున్న దుబాయ్ శ్రీనన్న సేవాసమితి ఉపధ్యక్షుడు బాలు బొమ్మిడి, సేవ సమితి అధ్యక్షుడు రవి డేవిడ్ కు అలాగే జగిత్యాల లో డాక్టర్ ఎల్లాల శ్రీనన్నాను సంప్రదించి ఆర్థిక సాయం కోరగా స్పదించిన అధ్యక్షులు, సేవాసమితి సభ్యులు అందరూ కలిసి తమ వంతుగా 18000 రూపాయల ఆర్థిక సాయన్ని కోన సురేస్ కు అందించారు. ఈ సందర్బంగా సురేష్ మాట్లాడుతూ నాకు ఆర్థిక సాయం చేసిన సేవాసమితికి సభ్యులుకు డాక్టర్ శ్రీనన్నకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షుడు బాలు బొమ్మిడి, బొప్పాపూర్ మాజీ సర్పంచ్ బిమేష్, కూరాకుల రాజు, పంపరి సురేష్, మాదా జనర్దన్ లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 19 ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సదుపాయాలు,మందుల లభ్యత తదితర అంశాల గురించి మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను విచారించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత వైద్య సేవలు, పౌష్టికాహారం, సిబ్బంది ప్రవర్తన తీరుపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.దామెర నూతన భవనం పనులు త్వరగా పూర్తి చేయాలి దామెర గ్రామంలో నిర్మాణంలో ఉన్న కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన.. పనుల్లో నాణ్యత లోపించకుండా వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. నూతన భవనాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల



న్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, ఆర్డీఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీలు డాక్టర్ లక్ష్మీపురం యశోద, డాక్టర్ సుమన్ కళ్యాణ్ ఎమ్మార్వో వీరాబాయి,దామెర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు, ఉప సర్పంచ్ నర్సింహా, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో చేనేతల క్రియాశీల పాత్రకు నిర్ణయం

**--చేనేతల రోడ్ మ్యాప్--2028' తీర్మానం**

**--మరో ఐదు బీసీ కులాలతో కొత్త సామాజిక సమీకరణం**

**-20 శాతం ఓటు బ్యాంకుతో సంకీర్ణ రాజకీయాల్లో కీలక పాత్ర లక్ష్యం**

**-తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశకు పునాది**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 18 :- తెలంగాణ రాజకీయాల్లో బీసీలు రాజ్యాధికార దిశగా ముందుకెళ్లాలని, అందులో భాగంగా చేనేత కులాలు క్రియాశీల పాత్ర పోషించాలని హోటల్ రమడ మనోహర్, హైదరాబాద్ లో 'చేనేతల రోడ్ మ్యాప్--2028' పేరుతో జరిగిన కీలక సమావేశంలో చేనేత కుల మరియు ఉద్యమ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు కీలక తీర్మానం ఆమోదించారు. మరో ఐదు బీసీ కులాలతో కలిసి కొత్త సామాజిక సమీకరణాన్ని రూపొందించి, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 శాతం ఓటు బ్యాంకును సమీకరించి తెలంగాణ రాజకీయాల్లో చక్రం తిప్పాలని, అవసరమైతే సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలని లేదా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించాలని నిర్ణయించినట్లు నాయకులు ప్రకటించారు. కార్యక్రమ రూపకర్త, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టీ. చిరంజీవులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణలో చేనేతల సామాజిక, రాజకీయ బలాన్ని వివరించారు. తెలంగాణలో చేనేతల జనాభా సుమారు 3.7 శాతం ఉన్నప్పటికీ, 20 నియోజకవర్గాల్లో చేనేత ఓటు బ్యాంకు బలంగా ప్రభావం చూపగల స్థాయిలో ఉందని వివరించారు. కొన్ని జిల్లాల్లో చేనేతల ఓటు శాతం 6 నుంచి 12 శాతం వరకు ఉండటం వల్ల రాజకీయంగా నిర్ణాయక శక్తిగా ఎదగగల సామర్థ్యం ఉందని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల్లో బీసీ కులాలు రాజకీయ పార్టీలుగా ఏర్పడి ప్రభుత్వాల్లో భాగస్వామ్యం పొందిన ఉదాహరణలను ప్రజెంటేషన్లో వివరించారు. బీసీలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదిగినప్పుడు పాలనలో భాగస్వామ్యం సాధ్యమవుతుందని, ఇది తెలంగాణకు కూడా వర్తిస్తుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో మరో కీలక అంశం చర్చకు వచ్చింది. భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో బీసీ వర్గాలకు చెందిన ముఖ్యమంత్రులు బాధ్యతలు చేపట్టారని, అయితే ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలు (తెలంగాణ--ఆంధ్రప్రదేశ్) మరియు ఒరిస్సాలో మాత్రమే బీసీ ముఖ్యమంత్రి రాలేదని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ స్పష్టం చేశారు. ఈ పరిస్థితిని మార్చడమే తెలంగాణ లక్ష్యంగా ఉండాలని, తెలంగాణను బీసీ ముఖ్యమంత్రి దిశగా నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'చేనేతల రోడ్ మ్యాప్--2028' లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సభలు, సమావేశాలు, సామాజిక చర్చా వేదికలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి కొత్త రాజకీయ సమీకరణాన్ని బలోపేతం చేయాలని తీర్మానించారు.

### తెలంగాణ రాజకీయాల్లో కొత్త దిశకు పునాది

ఈ సమావేశం తెలంగాణ రాజకీయాల్లో బీసీ వర్గాలు, ముఖ్యంగా చేనేత సమాజం ఒక కొత్త రాజకీయ దిశలో అడుగులు వేస్తున్నట్లు సంకేతమని పలువురు అభిప్రాయపడ్డారు. 2028 లక్ష్యంగా రూపొందించిన ఈ రోడ్ మ్యాప్ ద్వారా తెలంగాణలో బీసీల రాజ్యాధికార ఉద్యమానికి మరింత ఊపొస్తుందని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. చేనేతలు, ఇతర బీసీ కులాలు కలిసి 20 శాతం ఓటు బ్యాంకును రాజకీయంగా సంఘటితం చేయగలిగితే తెలంగాణలో ప్రభుత్వ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి చేనేత సంఘాల




ప్రతినిధులు, బీసీ నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశానికి వచ్చిన స్పందన అపూర్వంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల దిశనే మార్చే చర్చలు జరిగినట్లు పేర్కొన్నారు. చేనేత దినోత్సవం వ్యవస్థాపకులు యర్రమాద వెంకన్న నేత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఇరావతి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ దుడెం వెంకటరమణ, వైస్ చైర్మన్ జక్కని అనిత, అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, పద్మశాలి అన్నసాత్రాల మార్గదర్శి, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు చిలువేరు కాశీనాథ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, పద్మశ్రీ చింతకింది మల్లేశం, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాసబత్తిని రాజేశం, బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, కొండా లక్ష్మణ్ బాపూజీ ఫౌండేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్, కరీంనగర్ కార్పొరేటర్ వాసాల రమేష్, మాజీ అప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం, అయోధ్య అన్న సత్రం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బూరం శంకర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, బిసిఐఎఫ్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్, వీరస్వామి, ఇప్పనపల్లి సాంబయ్య, డాక్టర్ అవ్వారు వేణు కుమార్, చెన్న శ్రీకాంత్, చేనేత నాయకులు గంజి మురళి, పాశికంటి లక్ష్మీనరసయ్య, కందగట్ల బిక్షపతి, తెలంగాణ పద్మశాలి యువజన సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ కర్నాటి శ్రీనివాస్, ఏలే వెంకటనారాయణ, కరీంనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చోళ రాజేశ్వర్, బీసీ కులాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు చిక్కా దేవదాసు, ప్రముఖ జర్నలిస్టు విద్యా వెంకట్, ప్రముఖ న్యాయవాది బాస రాజేశ్వర్, పద్మశాలి సంఘ నాయకులు పొట్టబత్తిని జ్ఞానేశ్వర్, జెల్ల నరేందర్ నేత, వేముల రాము నేత, గడ్డం వెంకటేశ్వర్లు, చిలువేరు యాదగిరి, మహబూబ్నగర్ కార్పొరేటర్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు చేరాల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాపర్టీ టాక్సీలు తగ్గించడానికి కృషి చేస్తా సబితా ఇంద్రారెడ్డికి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 19 :-
మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ పరిధిలో విపరీతంగా పెరిగిన ప్రాపర్టీ టాక్సీలపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనమైన ప్రాంతాలకు అనుగుణంగా టాక్సీల విధానం ఉండాలని, ప్రస్తుతం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికంగా టాక్సీలు వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. హైదరాబాద్ జీహెచ్ఎంసి పరిధిలో అమలవుతున్న విధానాన్నే తమ ప్రాంతంలో కూడా అమలు చేయాలని వారు ఎమ్మెల్యే ని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రాపర్టీ టాక్సీల సమస్యపై జీహెచ్ఎంసి కమిషనర్‌తో చర్చించి, జీహెచ్ఎంసి పరిధిలో అమలులో ఉన్న విధానాన్ని మీర్‌పేట్ ప్రాంతంలో కూడా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శోభాయమానంగా సాగిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

కల్వకుర్తి మే 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కుర్మిద్ద గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవాలు గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, మంగళ వాయిద్యాలు, భజనలు, హారతులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమ్మవారి కళ్యాణోత్సవ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై భక్తి భావంతో పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు లాల్కోట జంగయ్య గౌడ్, వీరస్వామి గౌడ్, రామస్వామి గౌడ్, శేఖర్ గౌడ్, దామోదర్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

## అగ్నిప్రమాధాల పై మోత్కూర్ ఫైర్ సిబ్బంది అవగాహన కార్యక్రమం....!!

వార్త మిర్రర్ మోత్కూర్ మే 20
మోత్కూర్ మండలంలోనిప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎస్ ఎమ్ ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పాటించాల్సిన భద్రతా పై సూచనలు చేసి రెస్టారెంట్ సిబ్బందికి లి మరియు డ్రై కెమికల్ పౌడర్ ఎలా వాడాలో వివరించడం జరిగింది .ఈ అవగాహన కార్యక్రమంలో ఫైర్ సిబ్బందితో పాటు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆర్. భీముడు,లీడింగ్ ఫైర్ ఫైటర్ జి. వెంకటేశ్వర్లు,ఫైర్ ఫైటర్ టెక్నికల్ డి. నరేష్, ఫైర్ ఫైటర్స్ బి. రవీందర్ నాయక్, జె. అంజయ్య తదితరులు పాల్గొన్నారు....!!





## పని మనుషులతో అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ వెంకటరమణ

కాప్రా, వార్త మిర్రర్, మే 19 : ఇంట్లో పని చేసే సర్వెంట్ల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ కుటుంబాలకు సూచించారు.కుషాయిగూడ డివిజన్ శివ సాయి నగర్ శివ సాయి దేవాలయం సమావేశ మందిరం మంగళవారం సాయంత్రం జరిగిన మీ సురక్ష అవగాహన కార్యక్రమంలో మల్కాజ్గిరి అడిషనల్ డిసిపి ఎన్ వెంకటరమణ, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్, కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు శివ సాయి నగర్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, సభ్యులు కొండగళ్ల అశోక్, బర్ల రామచంద్రారెడ్డి, కందుల సత్యనారాయణ, నారా నర్సింలు, షాబాద్ దామోదర్ రెడ్డి, కాసుల సురేష్ గౌడ్, కృష్ణారెడ్డి, బింగి బిక్షపతి గౌడ్, నరసింహాచారి, శివలింగం, నారా శ్రావణ్ కుమార్, కాసుల రమేష్ రావు, సరికొండ రమేష్, శారదాంబ, నిర్మల, మహాలక్ష్మి, రేఖ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పనిబంద్ కొనసాగింపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 19:
భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి చేపట్టిన పనిబంద్ కొనసాగుతోంది. కార్మికుల సంక్షేమం, భద్రత, సామాజిక రక్షణ చర్యలు అమలు చేయాలని సంఘం ప్రభుత్వాన్ని కోరింది.అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. పరశురామ్ రెడ్డి, చైర్మన్ యం.డి. చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి సి. విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మికశాఖ ద్వారా శాశ్వత గుర్తింపు కార్డులు జారీ చేయాలని, 55 సంవత్సరాలు పూర్తిచేసుకున్న కార్మికులకు నెలకు రూ.3,000 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ వైద్య సేవలు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలపై వెంటనే చర్యలు తీసుకుని కేసుల దర్యాప్తు జరపాలని, దొంగిలించిన మెటీరియల్‌ను స్క్రాప్ వ్యాపారులు కొనుగోలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ అనుమతి లేని భవనాలను కూల్చివేసే ముందు సెంట్రింగ్ మెటీరియల్ తొలగించేందుకు అవకాశం ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ప్రభుత్వ నష్టపరిహారాన్ని రూ.20 లక్షలకు పెంచాలని కోరారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు లేకపోయినా పోలీస్ ఎఫ్ఐఆర్ ఆధారంగా నష్టపరిహారం అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీలో సెంట్రింగ్ సంఘానికి రెండు



ఎకరాల స్థలం కేటాయించాలని, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి సెంట్రింగ్ మెటీరియల్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని కోరారు.రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సెంట్రింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## సుందరయ్య గారి ఆశయాలను సాధిస్తాం..

### సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది మే 19
భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు,కమ్యూనిస్టు గాంధీగా ప్రసిద్ధి చెందిన పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుందరయ్య జీవితం పీడిత ప్రజల విముక్తికి,సామ్యవాద స్థాపనకు, అంకితమైనదని అన్నారు.దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన పునాది వేశారని,భూ పోరాటాలు,వ్యవసాయ కార్మికులను ఏకం చేసి,అంటరానితనంపై పోరాడారని అన్నారు.నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని సాయుధ దళాలకు నాయకత్వం వహించారని అన్నారు.ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎన్నికై, పేదల సమస్యలపై చట్టసభలలో గలమెత్తిన గొప్ప నాయకుడని అన్నారు.సుందరయ్య ఆశయ



సాధన కోసం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, భావనలపల్లి స్వామి, రమేష్, ఆకుల ధర్మయ్య, పాల్గొనడం జరిగింది..

## కేటీఆర్ ను కలిసిన గంప కృష్ణ గుప్తా

కాప్రా, వార్త మిర్రర్, మే 19 : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ను కాప్ర సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంప క్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో విజయపథం నడిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని రాబోయే రోజుల్లో ప్రజలంతా బిఆర్ఎస్ వైపే ఉంటారన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడం కెసిఆర్ కే సాధ్యమన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి నాయకునికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,నాయకులు మహేష్ గౌడ్,జయకృష్ణ,శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో అత్యున్నత విద్యార్హత గల ఉపాధ్యాయుల చే ఆంగ్ల మాధ్యమ బోధన- సర్పంచ్ సంతోష- శ్రీనివాస్

### ప్రభుత్వ బడిలో ఉచిత విద్యతోపాటు మధ్యాహ్న భోజనం- పాఠ్యపుస్తకాలు- యూనిఫామ్ లు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష్- శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులను కలిసి



ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల గురించి వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు, డొనేషన్లు భారం ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబ్ యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కే హైమద్, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎండ ఎక్కువగా ఉందా..? క్షణాల్లోనే నేరుగా మీ అకౌంట్లోకి డబ్బులు..

ఎండకు పనులకు వెళ్లలేకపోతున్నారా..? అయితే ఇప్పుడు హీట్ వేవ్ ఇన్సూరెన్స్‌లు అందుబాటులోకి వచ్చేస్తాయి. స్థానిక వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు డబ్బులు అకౌంట్లో వేస్తారు. ప్రస్తుతం కూలీలు, మహిళలకు వీటిని స్వచ్ఛంధ సంస్థలు అందిస్తున్నాయి. చాలా రాష్ట్రాల్లో వీటిని అందిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్నాయి. భానుడి ఉగ్రరూపంతో మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లాలంటేనే జనాలు భయపడిపోయే పరిస్థితి నెలకొంది. రోజువారీ కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగించేవారికి మరింత కష్టతరంగా మారింది. ఎండలకు పనులకు వెళితే వడదెబ్బ బారిన పడటంతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారు. దీంతో కొంతమంది ఎండ దెబ్బకు పనులకు వెళ్లకపోవడంతో జీవనం కష్టతరం అవుతుంది. ఇలాంటి వారి కోసం హీట్ వేవ్ ఇన్సూరెన్స్‌లు మార్కెట్లోకి వచ్చేశాయి. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఏదైనా రోజు పనులకు వెళ్లకపోతే ఆ రోజుకు అకౌంట్లో డబ్బులు వేస్తారు.నేరుగా అకౌంట్లోకి డబ్బులుపారామెట్రిక్ ఇన్సూరెన్స్ అని వీటిని పిలుస్తున్నారు. అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్, తోపుడు బండ్ల వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులకు స్వచ్ఛంధ సంస్థలు ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని ఈ ఇన్సూరెన్స్‌లు అందిస్తున్నాయి. వాతావరణశాఖ డేటా ప్రకారం లబ్దిదారుల అకౌంట్లో నేరుగా ఇన్సూరెన్స్ కంపెనీలు డబ్బులు జమ చేస్తోంది. దీంతో ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని అనేది ఉండదు. ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం కూడా ఉండదు. స్వచ్ఛంధ సంస్థలే కూలీల తరపున ప్రీమియం చెల్లిస్తాయి. ఈ ఇన్సూరెన్స్ మార్చి నుంచి జూన్ వరకు వేసవికాలంలో అమల్లో



ఉంటుంది. ఎండకు పనికి వెళ్లలేని సమయంలో వాతావరణశాఖ జారీ చేసే రిపోర్టులను పరిగణలోకి తీసుకుని వెంటనే డబ్బులు అకౌంట్లో వేస్తారు.మహిళల కోసం ప్రత్యేక పాలసీలుఇక ఎండల్లో పనిచేసే మహిళల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పాలసీలు కూడా ఉన్నాయి. వీరి కోసం ప్రత్యేక హీట్ వేవ్ ఇన్సూరెన్సులు అందుబాటులో ఉన్నాయి. సెల్ఫ్ ఎంప్లాయిడ్ ఉమెన్ అసోసియేషన్ అనే సంస్థ మహిళల కోసం ప్రత్యేకంగా ఐసీఐసీఐ లంబార్డ్‌తో కలిసి ఇన్సూరెన్స్ అందిస్తోంది. ప్రస్తుతానికి ఆ సంస్థ రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కోల్ కత్తాలో పైలట్ ప్రాజెక్టుగా బీమా సేవలు అందిస్తోంది. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా సేవలను విస్తరించనుంది.